# చిలుకూరుకు పోటెత్తారు

## శ్రీవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు

మొయినాబాద్, జనవరి 1 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయం భక్తులతో జనసంద్రంగా మారింది. కొత్త ఏడాదిలో అనుకున్న కోర్కెలు, లక్ష్యాలను నెరవేర్చాలని సోమవారం ఉదయం ఐదు గంటల నుంచే స్వామివారి దర్శనానికి భారీగా పోటెత్తారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉదయం 5 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యూలైన్లను ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తుల తాకిడి ఉదయం 12 గంటల వరకు అంతంత మాత్రంగానే ఉండగా.. ఆ తర్వాత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గర్భగుడి చుట్టూ ప్రతి రోజూ చేసే ప్రదక్షిణలను నిర్వాహకులు నిలిపేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు సొంత వాహనాలల్లో తరలిరావడంతో ప్రత్యేక పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తులు హైదరాబాద్ నగరం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ర్టాల నుంచి కూడా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న సుందరేశ్వరస్వామిని కూడా దర్శించుకున్నారు. చిలుకూరు శ్రీవారిని సుమారుగా 40 వేల నుంచి 50 వేల మంది దర్శించుకున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

### కనకమామిడిలో...

నూతన ఏడాది రోజున భగవంతుడిని దర్శించుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో భక్తులు సోమవారం కనకమామిడి గ్రామంలో ఉన్న సంఘుమేశ్వర(శివాలయం) ఆలయానికి అధికంగా తరలివచ్చారు. సాధారణంగా ప్రతి సోమవారం శివుడిని దర్శించునేందుకు భక్తులు వస్తుంటా రు. కానీ నూతన సంవత్సరం.. సోమవారం రెండు కలిసి రావడంతో భక్తులు అధికంగా వచ్చి పరమశివుడిని దర్శించుకున్నారు. అర కిలోమీటరు దూరం వరకు భక్తులు క్యూలో నిలుచున్నారు. అదేవిధంగా గ్రామంలోనే కొలువైన వేంకటేశ్వరస్వామిని కూడా భక్తులు దర్శించుకున్నారు.


మొయినాబాద్‌లోని చిలుకూరు బాలాజీ ఆలయంలో భక్తుల రద్దీ


ఇబ్రహీంపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా ఇబ్రహీంపట్నంలో కేక్‌కట్ చేస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు


షాద్‌నగర్‌టౌన్: షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేస్తున్న ఏసీపీ రంగస్వామి

# నూతనంగా..

## 2024కు స్వాగతం పలుకుతూ ఉమ్మడి జిల్లాలో ఉర్రూతలూగేలా వేడుకలు

- కొత్త సంవత్సరం అనుకూలిస్తుందని వివిధ వర్గాల ఆశాభావం
- సోమవారం ఆలయాలకు పోటెత్తిన భక్త జనం
- సెలవు రోజు కావడంతో ఇంట్లోనే.. కుటుంబ సభ్యులతో కలిసి కొత్త సంవత్సర వేడుకలు

రంగారెడ్డి, జనవరి 1 (నమస్తే తెలంగాణ): జిల్లాలో న్యూ ఇయర్ వేడుకలు ధూంధాంగా జరిగాయి. రాత్రి అంతా సందడిగా సాగింది. స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యుల నడుమ ఎవరి స్థాయిలో వారు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గెస్ట్‌హౌస్‌లు, రిసార్టులు, పార్కులు, క్లబ్‌లు, స్టార్ హోటళ్లు, కన్వెన్షన్లలో వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో వేడుకలు ప్రతి ఒక్కరినీ అలరింపజేశాయి. లైవ్‌మ్యూజిక్‌కు అనుగుణంగా కుర్రకారు డ్యాన్స్‌లతో హోరెత్తించింది. మరికొన్ని చోట్ల కుటుంబ సభ్యులంతా ఒకేచోట కూర్చుని వేడుకలను ఆస్వాదించారు. కొంతమంది ఇంట్లోనే విందు, వినోదాలు చేసుకోవడంతో వైన్స్ దుకాణాలు, నాన్‌వెజ్ దుకాణాల వద్ద సందడి నెలకొన్నది. హోటళ్లలో బిర్యానీ పార్సిళ్లకు కొత్త సంవత్సరం వేళ ఫుల్ గిరాకీ ఉండడంతో నిర్వాహకులు రేట్లను భారీగా పెంచారు. కొవిడ్ కొత్త వేరియంట్ భయాలున్నప్పటికీ ప్రజానీకం ఏమాత్రం వెనుకడుగు వేయలేదు.

### కిటకిటలాడిన ఆలయాలు..

నూతన సంవత్సరం వేళ సోమవారం..ఆలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడం వేడుకలకు కలిసొచ్చింది. ముందే ప్లాన్ చేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లి న్యూ ఇయర్ వేడుకలను జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి వేడుకలను బయట జరుపుకొన్నా సోమవారం మాత్రం అంతా ఇంట్లోనే ఉండి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు. కొందరు ఆలయాలను సందర్శించి కొత్త ఏడాదిలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని వేడుకున్నారు. మరికొందరు దగ్గరిలోని పర్యాటక ప్రాంతాలకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. ఒకరినొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. వాట్సాప్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులకు ఉద్యోగులు, ప్రజ లు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

### అన్నివర్గాల్లోనూ ఆశాభావం..

గతేడాది కొందరికీ మధుర జ్ఞాపకాలు, మరికొందరికీ చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. నూతన సంవత్సరం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని అని వర్గా ల ప్రజలు ఆశాభావంతో ఉన్నాయి. కరోనా సంక్షో భం సమిసిపోయి కొత్త ఏడాదిలో విద్యారంగంతోపాటు, వర్తక, వ్యా పార, వాణిజ్య, నిర్మాణ రంగాలకు తిరుగు ఉండదన్న ఆత్మవిశ్వాసాన్ని ఆయా వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. అన్నదాతలతోపాటు.. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల ఉద్యోగులు, వివిధ వర్గాల వారు నూతన సంవత్సరంలో సానుకూల పరిస్థితులు నెలకొని మునుపటిలా సాఫీగా సాగుతుందని ఆశావహ దృక్పథాన్ని వ్యక్తం చేస్తున్నారు.


షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు


చిలుకూరు బాలాజీ ఆలయంలో గోవింద నామస్మరణ చేస్తున్న భక్తులు

ప్రతి ఇంటా నూతన కాంతులు విరజిమ్మాయి. గెస్ట్‌హౌస్‌లు, అవుట్ డోర్ పార్టీలు.. డీజేల మోతలు యువతను ఉర్రూతలూగించాయి. సంబురాలు అంబరాన్నంటిన వేళ.. న్యూ ఇయర్‌ను ఘనంగా ఆహ్వానించారు. నూతన ఏడాదిని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లాలోని ఆలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. ఈ ఏడాదిలో అంతా మంచే జరుగాలని దేవుళ్లను వేడుకున్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ


అనంతపద్మనాభస్వామిని దర్శించుకుంటూ..

మొయినాబాద్ : కనకమామిడిలోని సంఘుమేశ్వర ఆలయం వద్ద బారులుదీరిన భక్తులు


చేవెళ్లటౌన్ : వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు...



చిలుకూరు బాలాజీ ఆలయంలో క్యూలైన్లలో భక్తులు

# అనంతగిరిలో భక్తుల సందడి


అనంతపద్మనాభస్వామి ఆలయం వద్ద భక్తులు


అనంతపద్మనాభస్వామిని దర్శించుకునేందుకు బారులుదీరిన భక్తులు

వికారాబాద్, జనవరి 1 : అనంతపద్మనాభస్వామి ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్ తదితర జిల్లాల నుంచి భక్తులు, పర్యాటకులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి స్వామివారిని దర్శించుకొని ఈ ఏడాదిలో సంతోషంగా జీవించాలంటూ వేడుకున్నా రు. మహిళలు ఉసిరిచెట్టు వద్ద పూజలు చేశారు. దర్శనం అనంతరం భక్తులు ఆలయ ఆవరణలో సేద తీరారు. పలువురు భక్తులు సెల్ఫీలు, ఫొటోలు దిగారు. అనంతరం ప్రశాంతమైన వాతావరణం, ప్రకృతిఒడిలో పర్యాటకులు నందిఘాట్ వద్ద సందడి చేశారు. ట్రెక్కింగ్ చేస్తూ యువతీయువకులు ఉత్సాహంగా గడిపారు. న్యూఇయర్ సందర్భంగా స్నేహితులు ఒకరికొకరు విషెష్ చెప్పుకొన్నారు. వెంట తెచ్చుకున్న పదార్థాలను అటవీ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అదేవిధంగా వికారాబాద్ సమీపంలో ఉన్న శ్రీ బుగ్గరామలింగేశ్వరాలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. మండలంలోని పులుసుమామిడి గ్రామ సమీపంలో ఉన్న పార్వతీ పరమేశ్వరుడి గుట్టపై సోమవారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రత్యేకపూజలు చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవ సోదరులు ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

కడ్తాల్ : మైసిగండి గ్రామంలోని మైసమ్మతల్లిని దర్శించుకునేందుకు భక్తుల క్యూ



కొడంగల్ : మహాలక్ష్మీవేంకటేశ్వరాలయంలో స్వామి దర్శనానికి..